నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

భాషా పండితులు వ్యాయామ ఉపాధ్యాయుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న భాషా పండితులు,వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులకై సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ బుధవారంతో పూర్తయిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం గోవిందరాజులు తెలిపారు .బుధవారం నాగర్ కర్నూల్ డీఈఓ కార్యాలయంలో పీటీలు, పండితుల విద్యా అర్హతల ధ్రువపత్రాల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న 154 తెలుగు పండితులు,129 హిందీ పండితులు, 62 వ్యాయామ ఉపాధ్యాయులు, ముగ్గురు ఉర్దూ ఉపాధ్యాయులు తమ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికై తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకున్నట్లు డీఈఓ తెలిపారు.

జిల్లాలో ఎంత కాలంగా ఎదురుచూస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వెరిఫికేషన్ ప్రక్రి యలో నోడల్ అధికారి కురుమయ్య,ఎసి రాజశేఖర్ రావు, సెక్టోరియల్ అధికారులు బరపటి వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, ఎస్జీఎఫ్ కార్యదర్శి పాండు, జిహెచ్ఎం తిరుపతయ్య, రాష్ట్రీయ పండిత పరిషత్ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన కొమ్ము శ్రీనివాస్ యాదవ్

నవ తెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ బీఎస్పీ ఇంచార్జి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌ను మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా ఎర్రవెల్లి కేసీఆర్ ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను కలసి కల్వకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ పరిస్థితిని వివరించారు.కార్యకర్తలు అధైర్య పడకుండా పార్టీ పూర్వ వైభవంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేసీఆర్ చెప్పినట్లు ఆయన తెలిపారు.



ఉపాధి హామి కూలీలకు కొలతలివ్వకుండా పెంచిన రూ. 300 ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్



నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి హామీ కూలీలకు కొలతలు లేకుండ ప్రభుత్వం పావంచిన 300 రూపాయలు చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న 3 నెలల బకాయి కూలి డబ్బులు చెల్లించని తెలంగాణ వ్యసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి హన్మంతు కలసి సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వ్యవసాయ కార్మిక సంఘాల పోరాట ఫలితంగా పార్లమెంటులో యూపీఏ వన్ ప్రభుత్వానికి వామపక్షాల మద్దతు ఇవ్వడం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 100 రోజుల పని గ్యారెంటీ చేస్తూ చట్టం చేయడం జరిగిందన్నారు. దీనినిచిన ఘనత వామపక్షాలది వ్యవసాయ కార్మిక సంఘాలదన్నారు. మన రాష్ట్రంలో 54 లక్షల జాబ్‌కార్డులలో కోటి 20 లక్షలహామీని పటిష్టంగా అమలు చేయడం కోసం పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీసం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ ఫలితం రావడంలేదని, మండుటెండలో పనిచేసిన రోజు కూలి 90 రూపాయల లోపు పడుతుందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పని ప్రదేశంలో టెంట్లు,మంచినీరు మొదలగు సౌకర్యాలు అందుబాటులో లేవనిఅన్నరు ముడు నెలలు అవుతుంది కూలీలకు డబ్బులు రావడం లేదన్నారు. ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు, మ. ఉపాధి హామీ పని దినాలను 200రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షణ కూలీలతో కలిసి పెద్ద ఏత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

వర్షాకాలంలో ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా తగు చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. అంతకుముందు పెద్ద చెరువు నుంచి విడుదల అయ్యి దిగువకు వెళ్ళే నీటి కోసం నిర్మాణం చేస్తున్న కెనాల్ పనులను మున్సిపల్ చైర్మన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి మరియు మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి గారితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్నది వర్షాకాలం కాబట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయన పెద్ద చెరువును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎంతో విశాలంగా ఉన్న పెద్ద చెరువు చుట్టూ కొందరు ఆక్రమించి భవనాలు నిర్మించుకున్నారని వారికి మున్సిపల్ నుంచి నోటీసులు జారీ చేయాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ గారికి ఆదేశాలు జారీ చేశారు.చైతన్య పాఠశాల ప్రక్కన పెద్ద చెరువు కు ఆనుకొని కొందరు వ్యక్తులు భూ ఆక్రమణ చేస్తూ కనిపించారు. వెంటనే ఎమ్మెల్యే అక్కడి వ్యక్తులను ప్రశ్నించగా సదరు వ్యక్తులు సరియైన సమాధానం ఇవ్వలేదు.సదరు వ్యక్తి ట్రాక్టర్ జెసీబీ తీసుకొని అక్కడ నుంచి పంపించారు.ప్రభుత్వ భూములు ఆక్రమించుకొన్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కమీషనర్‌కి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వాసంతో పని చేయండి

- బీఆర్ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ వాదానికి బహుజన వాదం కలుపుతూ రాష్ట్రంలో బీ ఆర్ఎస్ కు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని అప్పుడే మీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భరోసా ఇచ్చారు.సోమవారం కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా మాజీ ముఖ్యమంత్రి కలిశారు. ఈ సందర్భంగా గత రాజకీయాలు భవిష్యత్తులో మన ప్రణాళిక తదితర అంశాలను ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికలలో తలకుర్తి నియోజకవర్గం నుండి ఫలితాలు ఆశాజనకంగా వచ్చాయని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇదేవరవడి కొనసాగిస్తే మీకు రాజకీయ భవిష్యత్తు ఉండటమేగాక తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామీణ ప్రాంతాలలో బి ఆర్ ఎస్ ఓటు బ్యాంకు ను చెక్కు చెదిరిపోకుండా మన వైపు తిప్పుకోవాలని గుర్తు చేశారు. దేశంలోనే అత్యంత ప్రజా ప్రయోజనాలు కలిగిన సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రపంచ దేశాల దృష్టిని తెలంగాణ వైపు మరల్చేలా చేశామన్నారు. రైతుబంధు ఉచిత విద్యుత్తు పింఛన్లు బీమా వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర ఉద్యమ పార్టీ బిఆర్ఎస్కే దక్కుతుందన్నారు. ఒకసారి ఓడిపోయినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని మునుముందు బీఆర్ఎస్ తన విశ్వరూపాన్ని చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత మహిళలు విద్యార్థులు దేశ రాజకీయాల పట్ల విశ్లేషణ చేసుకోవలసిన అవసరముందన్నారు. ఒకవైపు మతమౌఢ్యం మరోవైపు విచ్చిన రాజకీయాలు చేస్తూ ప్రజల దృష్టిని మరల్చి రాజకీయ పత్రం జరపుకోవడం దురదృష్టకరమన్నారు. ఒకసారి ఓడిపోతే దాని నుండి గుణపాటాలు తీసుకుని మరింత పదునైన పట్టుదలతో పని చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చే ఎన్నికలలో విజయమని ఆయన దేమా వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల్లో ఉండండి ప్రజా సమస్యలు వెలికి తీయండి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా ప్రజలలో టిఆర్ఎస్ ను పాతుక పోయేలా పనిచేయాలని ఆయన చూపించారు.

నేటి నుంచి పాఠశాలలు ప్రారంభం

- ఖాళీ పోస్టులు, మౌలిక వసతులు కరువు
- సరఫరా కాని పుస్తకాలు, బట్టలు
- సర్కారు బడులకు రారాం..
- ప్రయివేటుకు వైపు మొగ్గు..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దేశంలోనే అక్షరాస్యతలో పాలమూరు అత్యంత వెనక బడిన జిల్లాగా పేరుంది.గట్టు,ఐజ, అలంపూర్ ప్రాంతాలలో 25 శాతానికి మించి అక్షరాస్యత లేదు.మహబూబ్‌నగర్ జిల్లాలో 859 పాఠశాలలో బాలికలు 34,218 మంది బాలురు 37,471 మంది చదువుతున్నారు. నారాయణ పేటలో 496 పాఠశాలల్లో బాలికలు 27,988, బాలురు 37,471 మంది చదువు తున్నారు.గద్వాలలో 461 పాఠశాలలో బాలికలు 31,421 మంది బాలురు 34,214 మంది చదువు తున్నారు.నాగర్‌కర్నూల్‌లో 832 పాఠశా లలో బాలికలు 28,641 మంది, బాలురు 32,008 మంది వనపర్తిలో 537 పాఠశాలల్లో 20,288మంది బాలికలు 22,553 మంది బాలురు చదువుకుంటున్నారు. మహబూబ్‌నగర్‌లో ప్రయివేటు ప్రభుత్వడిగ్రీ, జూనియర్ కళాశాలలు 10 ఉన్నాయి. నాగర్‌కర్నూల్‌లో 10 ఉన్నాయి. నారాయణ పేటలో 11, వనపర్తిలో 18 గద్వాలలో 12కళాశా లున్నాయి. జిహెచ్ఎంసీలు జిల్లాలో మహబూ బ్‌నగర్ జిల్లాలో16, నాగర్‌కర్నూల్‌లో 81, వనపర్తిలో 53, గద్వాలలో 30, నారయణపేటలో 49 ఖాళీలున్నాయి.

విద్యార్థులకు సమస్యల స్వాగతం



బాలానగర్‌లో పాఠశాలలో.. అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

పాఠశాలకు చేరని పుస్తకాలు విద్యార్థులకు అందని బట్టలు ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం అలసత్వం,విద్యాసంస్థల్లో టాయిలెట్లు, తాగునీటి సమస్య, ముఖ్యంగా విద్యార్థులకు మైదానం కరువు తదితర సమ స్యలు పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు దర్శన మిస్తున్నాయి. ప్రతి ఏటా విద్యాసంవత్సరం ప్రారంభంలో సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని చెబుతున్న పాలకులు ఆతర్వాత గాలికి వదిలిపెడుతున్నారు. అందుకే నాణ్యమైన విద్యకోసం సామాన్య మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థులకు మౌలిక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు కోరారు.

పాఠశాలకు కేటీయించిన నిధులు ఖర్చు చేయాలి.



మన ఊరు మనబడి పేరుమీద రూ. 6 వందల కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం విడదల చేసింది. కాని గుర్తించిన పాఠశాలలకు బడ్జెట్ విడదల చేయలేదు.ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. జిల్లా కేంద్రంలో మూత పడిన పాఠశాలలు తెరిపిస్తాని కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు చెప్పింది.ఇప్పుడా మాటఎత్తడం లేదు. విద్యాసంవత్సరం ప్రారంభం లోపు మేఘా డీఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేస్తామన్నారు.కాని ఆరు నెలలు అయినా ఇప్పటికీ అమలుచేయలేదు.జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే అతిపెద్ద బాలికల జూనియర్ కళాశాల ఉంది. దాదాపు అన్ని కోర్సులలో మూడు వేల 8 వందల మంది చదువుతున్నారు. కనీసం వీరికి మౌలిక వసతుల్లేవు.

ప్రశాంత్,
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్



పాఠశాలల ముందు ఇసుక కంకర కుప్పలు

అసౌకర్యాల మధ్య చదువులు ప్రారంభం

విద్యపై పెట్టే ఖర్చు దండగ అన్న రీతిలో తెలంగాణ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. దేశంలోనే అత్యల్ప అక్షరాస్యత ఇక్కడ ఉంది.ముఖ్యంగా ఇక్కడి నుంచి రాజకీయ ఉద్దండులు గెలిచి తెలంగాణ, దేశ రాజకీయాలలో చక్రం తిప్పారు. ఐజ,గట్టు వంటి ప్రాంతాలలో అక్షరాస్యత పెంపోందెందుకు పైలట్ ప్రాజెక్టు ద్వారా వినూత్న పథకాలను అమలు చేశారు.అయినా అక్షరాస్యత పెరగలేదు.ముఖ్యంగా తల్లిదండ్రులకు అవగహన కల్పించడంతో పాటు వారికి ఆర్థిక సావలంబన చేకూర్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. సుమారు సర్దుబాటు చేసిన తర్వాత ఇంకా 6వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాల్సింది. తెలుగు,హిందీ పండిట్ పోస్టులు లేకుండా విద్య సాగడం కష్టంగా ఉంటుంది.మౌలిక వసతులు లేని పాఠశాలలు సగానికి పైగా ఉన్నాయి. ముఖ్యంగా టాయిలెట్స్, తాగునీరు లేకపోవడంతో విద్యార్థులకు ఇంటి దగ్గర నుంచి ప్లాస్టిక్ బాటిల్ నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్నారు.

ఎక్కడి చెత్త అక్కడనే .....

నవతెలంగాణ బాలానగర్.

వేసవి సెలవులు మంగళవారంతో ముగియనున్నాయి.బుధవారం ప్రభుత్వ ఆదేశాల అనుసారం అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు తెచ్చుకొనున్నాయి. అయితే ప్రభుత్వ పాఠశాలలో మెయింటెనెన్స్ కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేసినప్పటికీ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పాఠశాలల ముందే ఇసుక కుప్పలు. కంకర కుప్పలు. అపరిశుభ్రతంగా ఉన్నాయి. ఎలక్షిషన్లు అమర్చలేదు. పాఠశాలలో చెత్తాచెదారం చేరుకొని ఉన్నది. ప్రయివేట్ పాఠశాలలో ఇప్పటికే పాఠశాలలను శుభ్రం చేసుకుంటూ ఇల్లులు తిరిగి పాఠశాలలకు తమ పిల్లలను పంపండి నాణ్యత మైన విద్యను అందిస్తామని ప్రైవేట్ పాఠశాలలు ఇల్లు తిరిగి పిల్లలను సమకూరుస్తున్నారు.ప్రభుతో పాఠశాలలో అటెండర్లు లేరు స్వీపర్రు పాఠశాలలో చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోయి అపరి శుభ్రపరిచేది ప్రభుత్వ ఉద్యోగులకు బయోమెట్రిక్ పెడితే బాగుంటుందని పేరెంట్స్ కమిటీ ఆరోపించింది.

ప్రజా సమస్యలపై మానవీయ కోణంలో పనిచేయాలి

-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజా సమస్యలు, సంక్షేమం విషయంలో అధికారులు మానవీయ కోణంలో పనిచేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం (ఐడిఓసి) లో జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ గారితో కలిసి జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 27 నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల అభివృద్ధి ఆగిపోయిందని ఇక మీదట అధికారులు అంతా కూడా అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. శంషాబాద్ నుంచి కర్నూలు వరకు ఇండస్ట్రీయల్ క్యారిడార్ చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు అని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు మరియు ఇరిగేషన్ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గతంలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొన్న భూములు రికవర్ చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీచేశారు. గౌరవ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత చట్టానికి, న్యాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థ ను కాపాడుతూ ప్రజాపాలన సాగిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.గత వేసవికాలం లో జిల్లా కలెక్టర్ గారి నేతృత్వంలో 99% నీటి ఎద్దడి లేకుండా సాఫీగా తాగునీరు సమస్యలు నివారించడానికి అధికారులు పనిచేశారని ప్రజా సమస్యలపైన అధికారులు ఎంతో నిబద్ధతతో పనిచేశారని ఆయన అభినందించారు. గత సంవత్సరం విద్యాశాఖ అధికారుల కృషి వల్ల మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే గిఫ్ట్ డిజిటల్ కంటెంట్ బుక్స్ ద్వారా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో విద్యార్థులు 20% అధిక ఫలితాలు సాధించారని వారు చేసిన కృషి ఫలితంగా ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం మంచి ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు. వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన చెప్పారు. ఇదే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి డిజిటల్ కంటెంట్ బుక్స్ అందించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోంది అని ఆయన చెప్పారు. తొలిసారిగా పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు యూనిఫాం టెక్స్ బుక్స్, నోట్ బుక్స్ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సాంకేతిక విషయాలు, చిన్న చిన్న విషయాలు చూపి ఎలాంటి అభివృద్ధి పనులను ఆపకండి అని, ఎవరైనా ప్రజలు సమస్యలతో వస్తే మానవీయ కోణం లో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 296 డబుల్ బెడ్రూం ఇండ్లు పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు ఎందుకు అలాట్ చేయలేదని హౌసింగ్ ఎఇని ప్రశ్నించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తున్నాం అని అధికారులు వివరించినప్పుడు,ఈ వేసవిలో మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 100 బోరు బావులు ఎమ్మెల్యే సొంత నిధులతో వేయించిన విషయాన్ని గుర్తు చేస్తూ , మీరు చెప్పిన లెక్కలు ఎక్కడా మ్యాచ్ కావడం లేదు అని పేపర్ మీద ఉన్న నెంబర్ కి నిజానికి సరిపోవడం లేదని ఆయన చెప్పారు. మిషన్ భగీరథ పై అనేక పిర్యాదులు ఉన్నాయని రాంరెడ్డి గూడెం లోని కంపెనీ లకు మిషన్ భగీరథ నీరు పోతుందని ఆరోపణలు ఉన్నాయని , వెంటనే దానిపై దృష్టి సారించి, క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తిరుమల దేవుని గుట్ట రైల్వే గేటు సమస్య ప్రధానమైనదని, అక్కడ ప్రాంతం పూర్తిగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితి నెలకొందని ఆర్ అండ్‌బీ అధికారులు వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి రైల్వే బ్రిడ్జి ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలని , అలాగే గుడ్డి మల్కాపూర్ నుంచి ఫతేపూర్ మైసమ్మ వరకు రోడ్డు ఏర్పాటు కోసం ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రజలకు రవాణా వ్యవస్థ మెరుగు పరచడానికి సమన్వయం చేసుకొని వారికి రోడ్డు వేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ మార్పు గురించి శ్రద్ధ వహించాలి అని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించాలని ఆయన చెప్పారు. అలాగే రానున్న వర్షాకాలంలో డ్రైనేజీ వ్యవస్థ నాలా తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి అని ఆయన చెప్పారు . అధికారుల పైన ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారు వారి ఆశలను వమ్ము చేయకుండా నిరంతరం పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేస్తుందని, కాబట్టి వాటిపై పూర్తి స్థాయిలో అధికారులు శ్రద్ధ వహించాలి అని, ప్రతి ఒక్క శాఖ పనితీరు మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నం చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. టార్గెట్ నిర్ణయించుకుని పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని 100శాతం అమలు చేసేందుకు ప్రతి శాఖ క్రింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు పని చేయాలని ఆయన కోరారు. ఇన్నాళ్లు మీరు పనిచేసిన వృత్తి మీ జీవితంలో తీపి గుర్తుగా మిగిపోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి గుగులోతు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ముస్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఖాతాలో ఈపీఎఫ్ జమ చేయాలి

నవతెలంగాణ-జడ్చర్ల



మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఖాతాలో ఈపీఎఫ్ జమచేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అన్నారు. మంగళ వారం ప్రిన్సిపల్ సెక్రెటరీ ఏంఏ , యూడీ దానకిషోర్‌కు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో కలిసి 2012 నుంచి 2024వరకు గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 30 వేల ఎనిమిది వందల పన్నెండు మంది కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్నారని తెలిపారు. సుమారు 15 సంవత్సరాల నుంచి వీరు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. బాదేపల్లి మున్సిపల్ కార్మికుల, కార్మికుల అకౌంట్లో జమ చేయని విషయమై తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్. (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శిలు,జనగాం రాజమల్లు, పాలడుగు సుధాకర్, మహబూబ్‌నగర్, జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్,నాంపల్లి డివిజన్ యూనియన్ బాధ్యులు, మల్లేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజనర్సు,, సెక్రటేరియట్లో కలిసి వినతిపత్రం అందజేశారు.

ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

నవ తెలంగాణ వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక బోనం ఏర్పాటుచేసిగ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, విజేందర్ రెడ్డి,మట్ట వెంకటయ్య గౌడ్, తంబాల్, ఎర్ర శీను, ప్రభాకర్, నిరంజన్ గ్రామ పెద్దలు ,నాయకులు ,భక్తులు పాల్గొన్నారు.



మతోన్మాదాన్ని తరిమి కొట్టండి

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్

నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భారతదేశం యువశక్తితో వెలిగిపోతున్న యువభారతంలో కులాలు, మతాల పేరుతో చిచ్చుపెట్టి రాజకీయ, ఆర్థిక లబ్ది పొందేందుకు ప్రయత్నం చేస్తున్న మతోన్మాద శక్తులను దేశంనుంచి తరిమి కొట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చాక ఉన్న ఉద్యోగాలను ఊడదీసి లక్షలాది మందిని నిరుద్యోగులుగా మార్చారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడు లేనంతగా నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. త్యాగాల స్ఫూర్తితో సాధించిన స్వాతంత్రోద్యమ చరిత్రను చెరిపి వేసి ఎలాంటి సంబంధం లేని వ్యక్తుల చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి విద్యను కషాయీకరణ చేయాలని చూస్తున్నారని తెలిపారు.మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ దాడులు చేస్తున్నారని,భాదితులకు అండగా ఉండాల్సిన పాలకపక్షాలు నిందితులకు కొమ్ముకాస్తున్నారన్నారు.అంతేకాకుండా దేశంలోని ప్రజలమధ్య సామాజిక అంతరాలను సృష్టించి సోదరభావంతో మెలిగే ప్రజలమధ్య కుల, మత ఘర్షణలు పెట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. ఇలాంటి వాటన్నింటికి వ్యతిరేకంగా యువతను చైతన్యవంతం చేస్తూ నికరంగా పోరాటం చేస్తున్నది ఒక్క భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) అని అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, మహేష్, రాజశేఖర్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపు

- జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ.వెంకటేశం
- విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు
- బ్లాక్ బెల్ట్ సాధించిన అజయ్ కుమార్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ.వెంకటేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని అల్ నూర్ స్కూల్ ఆవరణలో మంగళవారం కింగ్ షోటో కాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కరాటే మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేయాలన్నారు. క్రీడల్లో పాల్గొనే సర్టిఫికెట్లతో ఉన్నత చదువులతోపాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. గత 26 ఏళ్ల నుంచి వేసవిలో ఉచితంగా యోగా, కిక్ బాక్సింగ్, జూడో తదితర అంశాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న జహంగీర్ పాషా ఖాద్రీని అభినందించారు. విద్యార్థులు కరాటేలో బ్లాక్ బెల్టు వరకు ఎదగాలన్నారు. విద్యార్థులు ఇటు. కరాటే, విద్యపరంగా ఉన్నతస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో ఎస్. అజయ్ కుమార్ బ్లాక్ బెల్టు మొదటిడాన్ అందుకున్నట్లు కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. అదేవిధంగా సోఫియాన్, సాయి ప్రణీత్, మెహ్విష్ మనాల్, షాయిస్త మరియమ్, సాబేర్ పాషా బ్రౌన్, బెల్టు, మహ్మద్ తౌహిద్, హుమేరా బేగం, అమాన్‌అలీ, ఆనయ ఫాతిన్ పర్పుల్ బెల్టు, చాంద్ పాష, ఆయేషా బేగం, హఫ్సాబేగం బ్లూబెల్టు, రుఖీయ తమీన్, ఆఫియా ఫాతిమా, జార ఖానం, జువేరియ ఫాతిమా, అజ్మత్ పాతిమా, ముబీనాబేగం, ఎండి,ఆదీబ్ అలీ, నిఖిల్, సాత్విక్, అర్షద్ ఖాన్, ఎండి. ఖాజ అజీజ్ అహ్మద్, అబ్దుల్ రబీబ్, సయ్యద్ ఖాజ నబీల్, ఎల్లో, ఆరెంజ్ బెల్టులు సాధించినట్లు తెలిపారు.బ్లాక్ బెల్ట్ సాధించిన అజయ్ కుమార్ కు బెల్టు, సర్టిఫికెట్ అందజేశారు.గత ఏడాది డిసెంబర్ లో ముంబాయిలో జరిగిన అంతర్జాతీయ కరాటే మార్షల్‌అర్ట్స్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించిన అల్ నూర్ స్కూల్ విద్యార్థులు మారియబేగం, సాబేర్ పాషా ను ఘనంగా సన్మానం చేసి అభినందించారు.కార్యక్రమంలో అల్ నూర్ స్కూల్ ప్రిన్సిపాల్ నాజియసుల్తానా, కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ అహద్ సిద్దిఖీ, డైరెక్టర్ ఖాజాపాష, కింగ్షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, ప్యాట్రన్ లక్ష్మణ్, డాక్టర్ మీర్ సికందర్ అలీ, మీర్ షోయబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ స్కూళ్లలో ఫీజులు నియంత్రించాలి : వామపక్ష నాయకులు

నవతెలంగాణ - ఆత్మకూరు



స్కూళ్లలో ఫీజులు నియంత్రణ చేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మండల విద్యాధికారి భాస్కర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలి, మండలంలోని ప్రయివేట్ స్కూళ్లలో అధిక ఫీజులను అరికట్టాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని ,ఆత్మకూరు మండల విద్యాధికారి. భాస్కర్ సింగ్ కి మెమోరండం ఇచ్చామన్నారు..ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని ప్రయివేట్ స్కూళ్లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పుస్తకాలు దుస్తుల పేరుతో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ఎంఈఓ గారి పైన ఉందని వీటిని అరికట్టడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి.ఎస్ రాజు, సీపీఐ మండల నాయకులు మోస ,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ప్రసాద్, భీమన్న లింగన్న తదితరులు పాల్గొన్నారు.

లింగమయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని గుంటి పల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం గుంటి పల్లె గ్రామ ఆరాధ్య దైవంగా భావించే లింగమయ్య జాతర సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా లింగమయ్యను దర్శించుకుని పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, మక్తల్ నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు తులసిరాజు , వెంకట్ నరసింహారావు,గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక ప్రజాపాలనే లక్ష్యంగా పనిచేయాలి

- రాష్ట్ర ఎక్సైజ్,మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ - వనపర్తి

ప్రజలు మెచ్చేవిధంగా, పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు అధికారులు తమవంతు సహకారం అందించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపనగండ్ల, చిన్నంబావీ, పానగల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంగళవారం వనపర్తి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు.

వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష ;

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగు నీరు, పరిశుభ్రత, వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని తెలిపారు. పరిశుభ్రమైన తాగు నీటిని అన్ని కుటుంబాలకు సమానంగా అందించే విధంగా ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు ప్రతులు పంపించి పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించండి. అవసరమైన నిధులను అందిస్తాం. కలెక్టరేట్ నుండి పెట్రోల్, లూబ్రికెంట్, డ్రైవర్ ఖర్చులు భరిస్తామని సూచించారు.రేమద్దుల గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ఆధీనంలో తీసుకొని వైద్య సేవలు అందించేందుకు మల్టి లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విద్యా శాఖ ;

జిల్లాలో మొత్తం విద్యార్థులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఖాళీలు ఎన్ని ఉన్నాయని విద్యా అధికారినీ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు 54,306 మంది విద్యార్థులు, 2026 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, 364 ఖాళీలు ఉన్నట్లు డి.ఈ. ఓ గోవిందరాజులు వివరాలు వెల్లడించారు. చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో కొరత ఉన్న సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.పెద్దదగడ, పెద్ద మరూర్ లోని ప్రభుత్వ పాఠశాల, ఉన్నత పాఠశాల మొత్తం 4 పాఠశాలలకు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల్లో సైతం లేని విధంగా అన్ని వసతులు కల్పించాలని, వీటిని రెసిడెన్షియల్ పాటశాల మాదిరిగా ప్రత్యేక బోధన అందించేందుకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని, ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు సైతం అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోనీ అన్ని పాఠశాలలకు బాల బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యం తో ఏర్పాటు కావాలని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేసి 15 రోజుల తర్వాత ఎక్కడా మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. పాఠశాలలను ప్రతిరోజూ పరిశుభ్రం చేయించే బాధ్యతను పంచాయతీ సెక్రటరీకి అప్పగించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పెద్ద సైజు చెత్తకుండీ ఏర్పాటు చేయాలని సూచించారు . ఉపాధి హామీ ద్వారా పనులు చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు జారీ చేసి పనిదినాలు పెంచాలని ఆదేశించారు. లేబర్ కాంపోనెంట్ పెంచి మెటీరియల్ కపోనెంట్ అధికంగా మంజూరు అయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

పంచాయతీ రాజ్ ;

సీసీ రోడ్లు, బి.టి రోడ్లు మంజూరు అయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు ను ఆదేశించారు. టెండర్ అయి సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సి సెక్షన్ కింద నోటీసులు జారీ చేయాలని, ఇంకా టెండర్లు పిలువని వాటికి వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. పని పూర్తి చేసిన వాటికి వెంటనే మెజర్మెంట్ బుక్ పూర్తి చేసి ఎఫ్.టి. ఒ అప్లోడ్ చేయాలని సూచించారు.పాన్ గల్ నుండి కదిరేపాడ్ బి.టి రోడ్డు ను త్వరగా రెన్యువల్ చేయాలని అదేవిధంగా తుముకుంట పి. ఆర్ రోడ్డు, జడ్పి జటప్రోల్ వయా గోపలాపూర్ రోడ్డు ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరమైన కుటుంబాలకు ఉపాధిహామీ పథకం కింద మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు. కిందిస్థాయి ఉద్యోగులకు వాట్సప్ ద్వారా తగిన సమాచారం ఇవ్వాలని అధికారులను సూచించారు.

విద్యుత్ శాఖ ; విద్యుత్ శాఖ ద్వారా రైతులకు ఇబ్బంది పెట్టే పని చేయవద్దని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు కఠినంగా తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎంతమంది రైతులు వ్యవసాయ కనెక్షన్ల కు దరఖాస్తు చేసుకున్నారు, వాటి పురోగతి ఎంటి అని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ ఎస్.. ఈ లేకపోవడంతో విద్యుత్ సమస్యల పైన మూడు మండలాల నుండి వచ్చిన 24 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యల పై పూర్తిస్థాయి నివేదికను వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచించారు. విద్యుత్ అధికారులు ప్రజల సమస్యలను వినడం లేదని పెడచెవిన పెడుతున్నారని వచ్చిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించారు. ప్రజలు తమ సమస్యలను ఏ శాఖకు సంబంధించిన ఫిర్యాదులను ఇచ్చిన అధికారులు వినాలని వాటిని పరిష్కరించేందుకు అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. పట్టించుకోకుంటే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు.

మిషన్ భగీరథ ; మిషన్ భగీరథ నిర్వహణ లోపం వల్ల శుభ్రమైన నీరు రావడం లేదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని మంత్రి అన్నారు. గోపాల్ దీన్నే రిజర్వాయర్ నుండి వీపనగండ్ల, పాన్ గల్, చిన్నంభావి మండలాలకు వచ్చే మిషన్ భగీరథ నీరు పచ్చగా వస్తున్నాయని, నిర్వహణ లోపం ఎక్కడుందని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ప్రశ్నించారు. రేపటి నుండి జిల్లాలో పరిశుభ్రమైన నీరు రాకుంటే మాత్రం చర్యలు తీసుకోడానికి వెనుకాడమని హెచ్చరించారు.

వ్యవసాయం ; జిల్లాలో విత్తనాలు, ఎరువుల నిల్వల పై వివరాలు అడిగితెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువులను కొరత లేదని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అముతున్నట్లు రైతులు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదులు చేయాలని సూచించారు.

ఉద్యాన శాఖ ;2022 సంవత్సరంలో పాన్ గల్ మండలంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ తెగిపోవడం వల్ల ఒక రైతుకు చెందిన 45 మామిడి చెట్లు వేళ్లతో సహా కొట్టుకుపోయిందని ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఉద్యానవన శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులను నిలదీశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూసుకోవాలని, వెంటనే పంట నష్టం అంచనా వేసి పంపించాలని ఆదేశించారు.

ఇరిగేషన్ శాఖ : భీమ, కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని ప్రశ్నించారు. 700 ఎకరాలకు అవార్డు పాస్ చేయాల్సి ఉందని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ సమాధానం ఇచ్చారు. భూసేకరణ కు సంబంధించి మొత్తం ఎంత మంది రైతులు, ఎన్ని ఎకరాలు వాటి సర్వే నెంబర్ తో సహా అవార్డు పాస్ చేసేందుకు ఉన్న అడ్డంకుల పై సమగ్ర నివేదిక వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. చిన్నంబావి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలు, చెల్లంపాడు గ్రామంలో 700 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఉన్న సమస్యల పూర్తి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు.అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల భూ సమస్యలు ఫిర్యాదుల పై ఫిర్యాదు వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



డ్రాప్‌అవుట్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ - వీపనగండ్ల

డ్రాప్‌అవుట్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఆర్‌సి, ప్రాథమిక పాఠశాలలను గోవిందరాజులు సందర్శించారు.పాఠశాలలు పునః ప్రారంభం పై చేపట్టాల్సిన పనులను, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలన చేశారు. నేటి నుండి పాఠశాల ప్రారంభమవుతున్న అందున పాఠశాలల ముస్తాబు చేసి అలంకరించి పాఠశాల ప్రారంభానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేందుకు బడిబాట కార్యక్రమంలో అందరూ కృషి చేయాలని కోరారు .డ్రాప్‌అవుట్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి అందరూ పాఠశాలలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. పుస్తకాలను విద్యార్థులకు తక్షణమే పంపిణీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలేశ్వరయ్య, శ్రీనివాసులు, పరమేష్ స్వామి, సత్యనారాయణ సీఆర్పీలు వెంకటేష్ నాగరాజు, జిఆర్‌పి రాములు తదితరులు పాల్గొన్నారు.

జమ్ములమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

మృగశిర కార్తె సందర్భంగా జమ్ములమ దేవతను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దర్శించుకున్నారు.అనంతరం అక్కడ ఆయన పూజలు నిర్వహించారు.అమ్మవారిని ఆయన జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా పడి రైతులు వ్యవసాయ పనులు మునిగిపోయి లాభాల బాటలో పయనించాలని ఆయన మొక్కుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చినటువంటి భక్తులను ఆప్యాయంగా పలకరించి అక్కడ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో ఈ ఆలయానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆలయ కమిటీ నిర్వాహకలు గుర్తు చేశారు. ఆలయ కమిటీ వారు మాజీ మంత్రిని ఘనంగా సన్మానించారు. ఆయన వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ రమేష్ గౌడ్, విజయ్ కుమార్ , జాత్రు నాయక్,ఉంగ్లం తిరుమల్ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్ కంచరవి మురళి సాగర్ సూర్యవంశం, గిరి, స్థానిక నాయకులు యుగంధర్ రెడ్డి, చెన్నారెడ్డి ,రంగన్న రాములు, ముందే కోటి, అంజిపేట తిరుపతయ్య, తోట శ్రీను ఉన్నారు

చిరు వ్యాపారస్తులు బీమా కలిగి ఉండాలి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ ఆస్పత్రి ముందు బీఆర్ఎస్ నాయకురాలు చిరువ్యాపారం చేసుకుంటూ జీవనాధారాన్ని కొనసాగిస్తున్న ఆమె షాపు అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ఈ విషయాన్ని తెలుసు కున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం సంఘటన స్థలానికి వెళ్లి ఆమెకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరువ్యాపారస్తులందరూ ఖచ్చితంగా బీమా సౌకర్యం కలిగి ఉండాలని ఆయన సూచించారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్ ,రమేష్ గౌడ్, విజయ్ కుమార్,నందిమల్ల అశోక్ తిరుమల్ ,గంధం పరంజ్యోతి నిల స్వామి, సూర్యవంశం గిరి, మురళి సాగర్, స్టార్ రహీం,బాలరాజు తదితరులు ఉన్నారు

ఐటిఐకు దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఐటిఐలో చేరేందుకు మొదటి విడత అడ్మిషన్స్ కొరకు జిల్లా ప్రభుత్వ , ప్రయివేటు ఐటిఐ లో 2024 -25 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థిని విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బక్కన్న ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులందరూ ఆన్‌లైన్‌ల్లో దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ జూన్ 14 వరకు పొడిగించామని తెలిపారు. ఈ అవకాశాన్ని పదో తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 9849 643932 నెంబర్లు సంప్రదించాలని తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్‌లైన్‌ల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలన్నారు. దరఖాస్తు చేసేటప్పుడు వాడిన మొబైల్ నెంబరును మార్చకూడదన్నారు. దరఖాస్తు ఆన్‌లైన్‌ల్లో వెరిఫికేషన్ రుసుము 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. http//iti.telangana.gov.inలో లాగిన్ అవ్వాలని ఆయన పెర్కొన్నారు.


12న సర్టిఫికెట్ వెరిఫికేషన్

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల పరిధిలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులలో బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పూర్తిచేసిన వారికి ఈ నెల 12 బుధవారం నాడు మధ్యాహ్నం మూడు గంటలకు సర్టిఫికెట్ వెరిఫికేషనుకు హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. సర్వీస్ బుక్ సర్టిఫికెట్స్ తో జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి రావాలని తెలిపారు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ఘణపురం మండలం ఆగారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను పంచాయతీరాజ్ ఏఈ కబీర్దాస్ ప్రారంభించారు. ఈ రోడ్డు కమాలుద్దీన్పూర్ నుంచి ఆగారం మీదుగా గణపురం మండల కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణం పనులను పంచాయ తీరాజ్ ఏఈ కబీర్దాస్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్నూరు జయకర్ శ్రీకాంత్ రెడ్డి సాయి కుమర్ లో ప్రారంభించారు.

నిరుద్యోగ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- నిరుద్యో సమస్యల సాధనకై ఉద్యమించండి
- ఐడివైఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్

నవతెలంగాణ-పాన్‌గల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యల పరిష్కరించడంలో రెండు ప్రభుత్వాలు విఫలమైందని వారు విమర్శించారు పాన్‌గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు హాజరై వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు రాష్ట్రంలో దేశంలో లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి లేక సమస్యలతో సతమత్త అవుతున్నారని వారున్నారు రాష్ట్రంలో దేశంలో లక్షల పోస్టులు ఖాళీ ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పరిశ్రమాలు నిరుద్యోగులకు పెట్టుకోవడానికి అవకాశాలు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్నప్పటికీ ప్రభుత్వాలు శ్రమలు పెట్టడం లేదన్న యువతకు పని లేక చెడు మార్గంలో వెళ్ళిపోతున్నారు. యువజన సంఘం రాష్ట్రంలో దేశంలో నిరుద్యో సమస్యల సాధనకు పోరాటం నిర్వహిస్తుందని వారు గుర్తు చేశారు. నిరుద్యో సమస్యల సాధనకై ప్రభుత్వాల వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందన్నారు. యువజన సంఘాన్ని బలోపేతం చేయడానికి యువజన సంఘాలకార్యకర్త పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ,యువజన సంఘాల నాయకులు మహేష్, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్

పాఠశాలల పునః పారంభం ఘనంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

నవతెలంగాణ - వనపర్తి



పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. పాఠశాలలు వేసవి సెలవు అనంతరం ఈ విద్యా సంవత్సరంలో బుధవారం నుండి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రేపటి పాఠశాలల పునఃప్రారంభం ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలల అలంకరణతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు,ఏకరూప దుస్తులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశా లకు వెలుచున్న సందర్భంగా పిల్లలకు ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

కౌలుదారి రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి

- రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ రుణమాఫీ
- భీమా ఇన్సూరెన్స్ గిట్టుబాటు ధర
- విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఇంటర్నే విడుదల చేయాలి
- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ జబ్బార్



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

నవతెలంగాణ - పానగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ అమ్ములు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని రైతుభీమా ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల సమావేశం జమ్ముల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకురావడం జరిగిం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అందులో కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని భీమా ఇన్సూరెన్స్ రైతులు కల్పించి,గిట్టుబార ధర కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు మాసాల కిందట రైతులకు ఇచ్చినట్లుగా హామీని అమ్ములు చేసి ముఖ్యంగా కౌలు రైతులకు ఇన్ని రకాల గుర్తింపు కార్డు లను వర్తింపు చేసి రైతులు మాదిరిగానే కౌలు రైతులకు హక్కు కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు .ఖరీఫ్ సీజన్లో రైతులకు పెట్టుబడికి అన్ని బ్యాంకులు రుణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులకు రెండు లక్షల రుణమాఫీని ఏంటనే అమలు చేయాలని ప్రభుత్వం కోరారు. రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్ ఉన్న స్కాలర్షిప్ డబ్బులు ఏంటనే విడుదల చేయాలన్నారు. రైతులకు సీజన్లో అన్ని రకాల విత్తనాలను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ ,గ్రామ కార్యదర్శి జములయ్య ,సాయిలు, భీమయ్య, శ్రీరాములు, శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



కేంద్ర ప్రభుత్వం గతంలో తెచ్చినటువంటి నాలుగు లేబర్ కోర్డులను ఉపసంహరించుకోవాలని, కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం రాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గతంలో తెచ్చినటు వంటి నాలుగు లేబర్ కోర్డులను ఉపసంహరిం చుకోవాలన్నారు. కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారత ప్రజలు 2024 ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. గతంలో 300 సీట్ల నుండి ఇప్పుడు 25 సీట్లకు బిజెపి పడిపోయిందన్నారు. అదేవిధంగా 63 బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్ ,మహా రాష్ట్రలలో బీజేపీని ఓడించారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా లౌకిక శక్తులు ఎన్డీఏ కూటమికి వ్యతిరే కంగా ఉండాలని ఇండియా కూటమి బలపడ ిందన్నారు.సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా మతో న్మాదానికి వ్యతిరేకంగా లౌకిక రాజ్య రక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. కార్మిక వర్గం ఉద్యమాలు నిర్మించేందుకు సన్నద్ధం కావాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడులకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఈ చట్టాలను అమలు చేయమని తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక హక్కులకు భంగం కలగకుండా ముఖ్యమంత్రి కార్మికుల కనీస వేతనాలు పెంచాలని కనీస వేతన అన్ని రంగాల కార్మికులకు 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి పడ్డ ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మహమూద్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, బుచ్చమ్మ, జిల్లా కోశాధికారి శారద,జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, బుచ్చమ్మ, జిల్లా కోశాధికారి శారద జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు బుచ్చన్న నారాయణమ్మ కవిత సంధ్యారాణి నాగేంద్రమ్మ జ్యోతి నాగేంద్రమ్మ జ్యోతి, బాల కిష్టమ్మ బాలగౌడ్ ,రంగస్వామి ,విజయలక్ష్మి, బి.లక్ష్మి,రాధా శివమ్మ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com



బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి వినతిపత్రం

నవతెలంగాణ-కందనూలు

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి పట్టణంలోని 17వ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ కాలనీ 2010 పట్టాలు ఇచ్చారని, అప్పటినుండి దినదినం పెరుగుతూ కాలనీ బలపడిందన్నారు. కానీ సమస్యలు మాత్రం ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు. కాలనీ ఏర్పడడం నుంచి ఇప్పటివరకు రోడ్డు సౌకర్యం లేదని కనీసం మట్టి రోడ్డు అయినా వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేపట్టి మధ్యలోనే ఆపి వేశారని, మిషన్ భగీరథ పైపులు వేసి మధ్యలోనే ఆపేశారన్నారు. ఇంటి నెంబర్లు కూడా లేవని ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు మీ కాలనీకి రావడం లేదని, కాలనీలో ఉన్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, జిల్లా నాయకులు అశోక్, రామయ్య, యాదయ్య, వెంకటయ్య రవి, తదితరులు పాల్గొన్నారు.

పెంటవెల్లి శివారు సర్వేనెంబర్ 449లో ఉన్న సాగుభూమిని పేదలకు పంచాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలో మంగళవారం ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెంట్లవెల్లి గ్రామం రెవెన్యూ శివారులో ఉన్న సర్వే నెబర్449లో 64 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి పరిశీలన చేసిన ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక భూమిలోని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు డి.ఈశ్వర్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పెంట్లవెల్లి గ్రామ శివారు సర్వేనెంబర్ 449లో ఉన్న 64 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమిని భూమిలేని పేదలను గుర్తించి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై, వేల ఎకరాల భూములను ఆక్రమించుకున్నారని ఆయన విమర్శించారు. సెంటు భూమిలేని పేదలు రాష్ట్రంలో లక్షల మంది ఉన్న వారికి ఎందుకు భూమిని పంపిణీ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పలన దరఖాస్తులను పరిగణంలోకి తీసుకొని ఇళ్ల స్థలాలు, సాగు భూములు లేనటువంటి వారికి పంచాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భూ పోరాటాలు ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, సీఐటీయూ మండల నాయకులు బి.శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.గోపాల్, పి.రాజు, బాలస్వామి, ఎల్లయ్య, రాముడు, చిన్న ఎల్లయ్య, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని గట్టు రాయిపాకుల గ్రామానికి చెందిన తైలి శ్రీశైలం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబానికి గ్రామస్తులు రూ. 37,500 ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేసినట్లు తెలిపారు. మృతుడు తైలి శ్రీశైలం గత కొన్నేళ్లుగా హైద్రాబాద్ నగరంలో ప్లంబర్ పనులు చేసుకుని జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, ఇటీవల అతనికి కాలేయ వ్యాధి సోకడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం తైలి శ్రీశైలం మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఆగస్టు 24, 26న ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-కందనూలు

ఆగస్టు 24, 26 తేదీల్లో జాతీయ వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ నగరంలో జరుగుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ మెంబర్ కోట్ల గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్రంలో వికలాంగులకు ఎన్నో సమస్యలు వేధిస్తున్నాయని, వాటి పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ను అమలు చేయలేదని వాటి అమలు కోసం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే కేవలం 5.75 లక్షల మంది వికలాంగులకే ఆసరా పెన్షన్లు వస్తున్నాయన్నారు. శారీరక వికలాంగుల రోస్టర్ పాయింట్లను పదిలోపు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమస్యల సాధన కోసం మరింత ఉధృతంగా ఉద్యమం చేయడానికి అవసరమైన కార్యాచరణ ఈ రాష్ట్ర మహాసభల్లో రూపొందిస్తామన్నారు. ఈ సమావేశాలకు జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

నేడు కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-అచ్చంపేట

లోక్ సభ ఎన్నికలలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మల్లురవి గెలుపొందడంతో బుధవారం అచ్చంపేటలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఈ ర్యాలీకి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్, గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరితా తిరుపతయ్య పాల్గొంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

మొక్కలను నాటిన ఎంపీడీవో ప్రసన్నకుమారి



నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో ఎంపిడిఓ ప్రసన్నకుమారి నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. హరితహారం లో భాగంగా మొక్కలు వారు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క మొక్క యొక్క పరిరక్షణ ఎంతో ముఖ్యమని నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మారుతాయని వారన్నారు. మొక్కల యొక్క పరిరక్షణ మన అందరి బాధ్యత అని వాటిని పట్ల నిర్లక్ష్యం వహించకూడదని వారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి, మంచాలకట్ట గ్రామపంచాయతీ కార్యదర్శి అశ్విని, సీనియర్ మేటి రమేష్ యాదవ్, గడ్డి గోపుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ఫీజులను నియంత్రించాలి

- మాజీ సైనికుడు దుగ్యాని వెంకటేష్

కందనూలు : రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలల్లో ఫీజు నియంత్రణ లేనందున అడ్మిషన్ల ముసుగులో ఫీజుల పేరుతో అధికంగా దోచుకుంటున్నారు. అలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని మాజీ సైనికుడు దుగ్యాని వెంకటేష్ డిమాండ్ చేశారు. గుర్తింపులేని అనేక కళాశాలలు అడ్మిషన్లు తీసుకుంటున్నారు. అకాడమీ పేర్లతో ఇంటర్మీడియెట్ అడ్మిషన్లు చేస్తున్నా అధికారులు ఏపట్టించుకో కపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఇంటర్ అడ్మిషన్లు చేస్తున్న అకాడమీల పై క్రిమినల్ కేసులు పెట్టి, గుర్తింపులేని కళాశాలలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో లక్షలాది ఫీజులు వసూలు చేస్తున్నా.. ఇంటర్ విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే ఫీజులను కళాశాలల్లో నోటీసు బోర్డులలో ప్రదర్శించి ఫీజులు తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాన్నారు.

ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ తారాసింగ్



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రని మంగళవారం సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ తారాసింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రికి విచ్చేసిన రోగులను పరామర్శించి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో డెలివర్స్ సంఖ్యను పెంచాలని, ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండేటట్లు చూడాలని, వివిధ ప్రోగ్రాంలకు సంబంధించి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రమాకాంత్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, నర్సింగ్ ఆఫీసర్లు ఉప్పాత్, వెంకటమ్మ, నజీర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలు విధానంలో మార్పులు

- శాశ్వత ఉద్యోగులతో మాత్రమే పన్ను వసూలు చేయించాలి
- పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-అచ్చంపేట

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలలో ఆస్తిపన్ను వసూలు విధానంలో మార్పులు చేశారు. కేవలం శాశ్వత ఉద్యోగులతో మాత్రమే ఆస్తిపన్ను వసూలు చేయించాలని పురపాలక శాఖ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఆదేశాలు విడుదల చేశారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది మున్సిపాలిటీలలో ఆస్తి పన్ను వసూలు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాలో సక్రమంగా జమ కావడం లేదని, అవినీతి జరుగుతుందని పురపాలక శాఖ రాష్ట్రస్థాయి అధికారులు గుర్తించారు. ఆస్తిపన్ను వసూలు విధానంలో అవినీతిని నిర్మూలించడానికి నూతన విధానం అమలు చేయడం జరుగుతుంది. ప్రాపర్టీ టాక్స్ చేతి యంత్రాలలో ఇంటి యజమాని అసెస్మెంట్ నెంబర్ వేసి ఆస్తిపన్ను వసులు చేయడం జరుగుతుంది. కుటుంబ యజమానికి రసీదు అందజేస్తారు. ఆస్తిపన్ను రోజువారి వసూలు వచ్చిన డబ్బులు ప్రభుత్వ ఖజానాలో జమ చేయడంలో ఆలస్యం జరుగుతుంది. ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారని పురపాలక శాఖ గుర్తించింది. అవుట్ ర్సింగ్ సిబ్బంది అవినీతికి పాల్పడితే డబ్బులు రికవరీ చేయడం ఇబ్బందిగా ఉంటుంది. క్షేత్రస్థాయిలో ఆస్తిపన్ను మెజర్మెంట్ కొలతలు తీసుకునే సందర్భంలో తక్కువ చూయిస్తున్నారు. దీంతో ఆస్తిపన్ను తక్కువ నమోదు అయ్యే అవకాశాలు ఉంటున్నాయి. దీని ద్వారా మున్సిపాలిటీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుంది. శాశ్వత ఉద్యోగులు అయితే రికవరీ చేయడానికి సులభంగా ఉంటుందని, శాఖ పరమైన చర్యలు తీసుకోవచ్చు అనే ఉద్దేశంతో రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట నాలుగు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక్కడ అధికంగా ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతి మిషన్లు తీసుకెళ్లి ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారు. ఇకనుంచి ప్రతి మున్సిపాలిటీలో రెగ్యులర్ సిబ్బంది మాత్రమే ఆస్తిపన్ను వసూలు చేయాలని విధివిధానాలు కృపలక్షక ఖరారు చేసింది.



రెగ్యులర్ సిబ్బందికి అప్పగించాం..



పురపాలక శాఖ ఆదేశాల మేరకు ఆస్తి పన్ను వసూలు విధానాన్ని రెగ్యులర్ ఉద్యోగులకు అప్పగించాం. మున్సిపాలిటీలో 6,500 నివాస గృహాలు ఉన్నాయి. అదనంగా పాత నివాస గృహాలు ఉన్నాయి. వాటికి అసెస్మెంట్ నెంబర్ ఇవ్వలేదు. గత ఆర్థిక సంవత్సరంలో 75 శాతం ఆస్తి పన్ను వసూలు చేశాం.

- శ్యాంసుందర్, మున్సిపల్ కమిషనర్ అచ్చంపేట.

ఈ పోస్ట్‌మాన్ మాకొద్దు..

- గామస్తుల నిరసన..
- ఉపాధి కూలీలకు.. పెన్షన్ దారులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-వెల్దండ

విధుల పట్ల, ఎదుటివారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ పోస్టుమాన్ మాకొద్దంటూ.. వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామ ఉపాధి కూలీలు, పెన్షన్ దారులు వెల్దండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పోస్ట్‌మాన్‌గా పనిచేస్తున్న ఇందిరకు బదులుగా ఆమె భర్త విధులు నిర్వహిస్తూ గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారిని విధుల నుండి తొలగించాలని కూలీలు, పెన్షన్ దారులు డిమాండ్ చేశారు. పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్‌మాన్ భర్త శరతులు భరించలేకపోతున్నామని వారు వాపోయారు. పోస్ట్ ఆఫీస్‌కి రావాలంటే ఉదయం 9గంటలలోగా మాత్రమే రావాలని, అవసరమైతే పని మానుకొని పోస్ట్ ఆఫీస్ వద్ద ఉంటే మాత్రమే డబ్బులు అందజేస్తానని ప్రశ్నించిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే వారిపై కక్ష సాధింపు చర్యలుగా పెన్షన్ డబ్బులు, ఉపాధి కూలీల డబ్బులను చెల్లించేందుకు రోజుల తరబడి కార్యాలయానికి తిప్పుతారని కూలీలు, పెన్షన్ దారులు ఈజీఎస్ అధికారులకు తెలియజేశారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పోస్ట్‌మాన్ తీరును సరిచేయాలని వీలైతే ఇక్కడి నుంచి బదిలీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న ఉపాధి హామీ ఏపీఓ ఈశ్వర్ జి కూలీల వద్దకు చేరుకొని కూలీలందరి కూలీ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ చేసే విధంగా కృషి చేస్తానని బ్యాంకుల వద్ద కూలీ డబ్బులు తీసుకోవాలని అందుకు అధికారులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.



మూడు నెలల డబ్బులకు 2 వేలే.. ఇచ్చారు..



నేను ఉపాధి కూలీ పనులకు గత మూడు నెలలుగా వెళుతున్నాను. గ్రామంలోని పోస్ట్ కార్యాలయం వద్దకు ఉపాధి కూలీ డబ్బుల కోసం వెళితే.. పోస్టు మాస్టర్ కేవలం 2 వేలు మాత్రమే అందజేసి మిగాతా డబ్బులు ఇంకా జమా కాలేదని సమాధానం ఇచ్చారు.

- కటిక యాదమ్మ, చెరుకూరు గ్రామం.

ప్రశ్నించినందుకు 20 రోజులు తిప్పారు..



ఉపాధి కూలీ డబ్బులు పోస్టు ఆఫీస్ ఖాతా ద్వారా అందించాలని ఆలస్యం ఎందుకు చేస్తున్నారని పోస్ట్ మాన్ ను ప్రశ్నించినదుకు నన్ను 20 రోజులు తిప్పుకొని నా డబ్బులు ఇచ్చారు.

- నీలం జంగమ్మ, ఉపాధి కూలీ, చెరుకూరు గ్రామం.

పోస్ట్ ఆఫీస్ బుక్ సైతం ఇవ్వడం లేదు..

ఆన్‌లైన్‌లో ఏదో లింకు కావాలని గత నెల రోజుల క్రితం పోస్ట్ ఆఫీస్ ఖాతా బుక్కు తీసుకున్నాడు. ఇప్పటి వరకు బుక్ ఇవ్వడం లేదు. డబ్బులు ఇవ్వడం లేదు. బుక్కు కోసం డబ్బుల కోసం వెళితే.. ఈరోజు రా.. రేపు రా.. మాపురా.. అంటున్నారు. ఉపాధి కూలీ డబ్బులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న.

- కటిక లక్ష్మమ్మ, ఉపాధి కూలీ, చెరుకూరు గ్రామం.

మున్సిపల్ అవిశ్వాసం పైన అంతులేని చర్చ..?

- నేడు అవిశ్వాసం సమావేశం జరిగేనా..?

నవతెలంగాణ-అచ్చంపేట

భారత రాష్ట్ర సమితి పాలనా ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. లోక్ సభ ఎన్నికలలో రాష్ట్రంలో ఒక్క ఎంపీ సీట్ కూడా బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవలేకపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీఆర్‌ఎస్ మున్సిపల్ చైర్మన్ ఉన్న మున్సిపాలిటీలలో అవిశ్వాసం సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంటుంది. 14 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి అవిశ్వాస తీర్మానం కోసం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నేడు సమావేశం నిర్వహించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో అచ్చంపేట మున్సిపాలిటీలో నేడు జరగనున్న అవిశ్వాస సమావేశంపై ఉత్కంఠంగా చర్చ జరుగుతుంది. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 20 వార్డులకు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు 13 మంది గెలుపొందారు. 6 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గెలుపొందారు. ఒక్కరు బీజేపీ కౌన్సిలర్‌గా గెలుపొందారు. బీఆర్‌ఎస్ కౌన్సిలర్ నరసింహ గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నారు. శాసనసభ ఎన్నికల ఫలితాల అనంతరం అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా డాక్టర్ వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందారు. 5, 19, 2వ వార్డుల బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. వీరితో పాటు మరో ముగ్గురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాస సమావేశానికి మద్దతు ఇస్తున్నట్లు కలెక్టర్‌కు ఇచ్చిన దరఖాస్తులో సంతకాలు చేసినట్లు తెలిసింది. బీజేపీ కౌన్సిలర్ కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆఫీసియో ఓటు తో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల సంఖ్య 16 చేరుకుంటుంది. నేడు అవిశ్వాస తీర్మానం సమావేశం జరుగుతే.. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్‌గా బాధితుల స్వీకరించి అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తం పైన నేడు జరగనున్న మున్సిపల్ అవిశ్వాస తీర్మాణ సమావేశంపై పట్టణంలో ఉత్కంఠంగా చర్చ జరుగుతుంది.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు..



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని.. ఫోన్‌లలో వాట్సాప్ లలో వచ్చే మెసేజీలకు, లింకులకు, తప్పుడు సమాచారాలకు స్పందించరాదని ఊరుకొండ ఏఎస్సై ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఆలయానికి వచ్చిన భక్తులకు, పరిసర గ్రామాల ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది విజయ్ క్రాంతి, హర్షలు మాట్లాడుతూ.. సైబర్ నేరగాళు లోన్లు ఇస్తామని ఆశపెట్టి తమ అకౌంట్‌లో డబ్బులు డ్రా చేసుకుంటారని.. సైబర్ నేరగాళ్ల మెసేజులకు మోసపోవద్దనీ తెలిపారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని.. తమ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ లింకులు, గూగుల్ మెసేజ్‌లు ఓపెన్ చేసి మోసపోద్దని తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని.. మైనర్లు వాహనాలు నడిపితే వారితోపాటు వారి తల్లిదండ్రులకు కూడా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు చట్టం పైన.. సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు ఆకతాయిల వల్ల వచ్చే ఇబ్బందులు అరికట్టేందుకు షీ-టీమ్స్ ప్రత్యేకంగా పనిచేస్తున్నాయని.. మహిళలకు ఇబ్బందులు కలిగినప్పుడు 1960 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని.. అన్ని వేల అందుబాటులో ఉండే 100 నెంబర్‌కి కాల్ చేసి సమాచారం అందజేసి న్యాయం పొందాలని తెలిపారు. ప్రజలందరూ సమానమేనని కుల, మత బేధ తారతమ్యం లేకుండా ఒకరిని ఒకరు గౌరవించుకోవాలని సూచించారు. ఫోన్‌ల ద్వారా, అపరిచిత వ్యక్తుల ద్వారా ఏవైనా సమాచారం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మల్లేష్, కృష్ణ, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు, తదితరులు ఉన్నారు.

మొలచింతలపల్లికి విద్యుత్ సౌకర్యం కల్పించండి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలో గల మారుమూల ప్రాంతం మొలచింతలపల్లి గ్రామంలో సుమారు 750 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. గ్రామంలో చాలా రోజులుగా కొన్ని వీధులలో విద్యుత్ స్తంభాలు లేక చాలా మంది ప్రమాదాల బారినపడుతున్నారు. పాము కాటుకు కూడా గురవుతు న్నారు. కాబట్టి మా గ్రామానికి సరిపడా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని ఎలక్ట్రిసిటీ ఎస్‌ఈకి మాజీ సర్పంచ్ కమ్మరాజు యాదవ్ వినతి పత్రం అందజేశారు.

ఘనంగా జమ్ములమ్మ పండుగ



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో రైతు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జమ్ములమ్మ పండుగను నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులు గ్రామం సిరిసంపదలతో విరజిల్లాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని జమ్ములమ్మ తల్లికి పొట్టేల, మేక పోతులు, కోళ్లు సమర్పించుకుంటారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటీ అధ్యక్షులు తూముకుంట ప్రభాకర్ రెడ్డి, గుర్రంపల్లి కురుమయ్య, పబ్బం లోకం గౌడ్, బోయ రాముడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మేకల గోపాల్, సింగిల్ విండో డైరెక్టర్ మహేష్, మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బీసీ కులగణన నిర్వహించాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం బీసీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఆరు నెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగుస్తున్న బీసీ కులాల గణన, చేపట్టకపోగా, సకాలంలో నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా కన్వీనర్ ఎం.రవీందర్ గౌడ్, జిల్లా యువసేన అధ్యక్షులు నేశ లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సదుర్ల తిరుపతయ్య, సుధాకర్ గౌడ్, రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్, పబ్బతి శ్రీనివాసులు, బీసీ సేన పట్టణ అధ్యక్షుడు కొత్ర శ్రీనివాసులు, గంగోజి, చైతన్య, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ కలిగిన ఎస్జీటీలు వెరిఫికేషన్ చేయించుకోవాలి : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులు స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ అర్హత కలిగి ఉన్న ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్ స్పెషలైజేషన్ పదోన్నతి కొరకు సర్వీస్ రిజిస్టర్ ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు బుధవారం నాగర్‌కర్నూల్ డీఈవో కార్యాలయంలో వెరిఫికేషన్ చేసుకోవాలని డీఈఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఎస్జీటీ ఉపాధ్యాయుల నుండి స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా పదోన్నతి పొందుటకై కావలసిన ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను డీఈవో నాగర్‌కర్నూల్ వెబ్సైట్ https://deonagarkurnool.weebly.com యందు ఉంచబడిందని తెలిపారు.

సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి : డీఈఓ

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులకై సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ బుధవారంతో పూర్తవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.గోవిందరాజులు తెలిపారు. బుధవారం డీఈఓ కార్యాలయంలో పీటీలు, పండితుల విద్యా అర్హతల ధ్రువపత్రాల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలో పనిచేస్తున్న 154 తెలుగు పండితులు, 129 హిందీ పండితులు, 62 వ్యాయామ ఉపాధ్యాయులు, ముగ్గురు ఉర్దూ ఉపాధ్యాయులు తమ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికై తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకున్నట్లు డీఈఓ తెలిపారు. జిల్లాలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియలో నోడల్ అధికారి కురుమయ్య, ఏసీ రాజశేఖర్ రావు, సెక్టోరియల్ అధికారులు బరపటి వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, ఎస్జీఎఫ్ కార్యదర్శి పాండు, జీహెచ్‌ఎం తిరుపతయ్య, రాష్ట్రీయ పండిత పరిషత్ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి జూపల్లి పరామర్శ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మే 31న కొల్లాపూర్ మండలం, ముక్డిగుండం గ్రామంలో దేశవత్ శ్రీరాము లు కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. ముగ్గురి కుమారులలో చిన్న కుమారుడు దేశవత్ పవన్ మరణించారు. బాధిత దేశవత్ శ్రీరాములు కుటుం బాన్ని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ హనుమంతు నాయక్, ముక్కిడి గుండం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ శారద లోకేష్, మాజీ ఎంపీటీసీ బోడమ్మ లోక్యా నాయక్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడిబాటలో మంత్రి జూపల్లి



నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం సింగోటం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ బడులకంటే ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థుల సంఖ్య పెంచాలని డీఈవో, ఎంఈఓ, ఉపాధ్యాయులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.8కోట్లు విద్యకే కేటాయిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలకు వీధిలైట్ల ఏర్పాటు



నవతెలంగాణ- ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామంలో పలు కాలనీలో విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు వెలగకపోవడంతో స్పెషల్ ఆఫీసర్, గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో మంగళవారం కొన్ని స్తంభాలకు నూతనంగా బల్బులు ఏర్పాటు చేశారు. చీకటి నుంచి వెలుగులు నింపుతూ గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పిస్తూ వీధి లైట్లను గ్రామ పంచాయితీ కార్మికులు నిరంజన్, లాలు గౌడ్ విద్యుత్ స్తంభాలకు అమర్చారు.

ఎడ్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన నవీన్‌కుమార్



నవతెలంగాణ - బిజినేపల్లి

బీఈడీలో ప్రవేశం పొందేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఎడ్‌సెట్‌లో మలిశెట్టి నవీన్ కుమార్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన నవీన్ కుమార్‌కు రాష్ట్రంలో మొదటి ర్యాంక్ రావడంతో తల్లిదండ్రులు మలిశెట్టి వెంకటస్వామి, విజయమ్మల సంతోషం వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుంచి చదువుల్లో చురుకుగ్గా ఉన్న నవీన్ కుమార్ ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి వరకు బిజినేపల్లిలోని సరస్వతి విద్యా నికేతన్లో చదువగా, ఇంటర్ వనపర్తి జిల్లా కొత్తకోటలోని కొత్తకోట పబ్లిక్ స్కూల్లో పూర్తి చేశాడు. ఎమ్సెట్ ఉత్తమ ర్యాంక్ సాధించి భువనగిరి జిల్లా ఘటికేసర్ లోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి ఎడ్సెట్ రాశాడు. ఎడ్సెట్ ఫలితాల్లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించి గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలిచిన నవీన కుమార్ను అల్లీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ మల్లికార్జున్లు అభినందించారు.

వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

- బీసీ అభివృద్ధి శాఖ అధికారి కృష్ణమాచారి



నవ తెలంగాణ - నారాయణపేట

వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలని బీసీ అభివృద్ధి శాఖ అధికారి కృష్ణమాచారి అన్నారు. మంగళవారం బీసీ కళాశాల వసతి గృహం నారాయణపేటలోని వసతి గృహ సంక్షేమ అధికారులకు, నాలుగవ తరగతి సిబ్బందికి వసతి గృహ నిర్వహణ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన వంటకాలను తయారు చేసే విధానాలు తగు సూచనలు ఇచ్చారు. నాలుగవ తరగతి సిబ్బంది విద్యార్థులకు ప్రతి రోజు 24 గంటలు అందుబాటులో ఉండి విద్యార్థుల ఆరోగ్యం విషయంలో బాగోగులు చూసుకుంటూ వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నాలుగవ తరగతి సిబ్బంది, వార్డెన్లు మసూద్, మాసూం, మైజొద్దీన్, మంజుల,రేణుక, ముస్తఫా , శివ పాల్గొన్నారు.

ఏకరూప దుస్తుల అందచేత



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రా థమిక పాఠశాలలో మహిళా సంఘాల ఏజెన్సీ ద్వారా కుట్టిన ఏకరూప దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయురాలు శ్వేతకు వీ ఏ ఓ అశోక్ , మహిళా సంఘాల సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మీతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు పీఆర్టీయూటీజీకే సాధ్యం

- పీఆర్‌టీయూ టీజీ జిల్లా అధ్యక్షులు మహేష్

నవతెలంగాణ - నర్వ

ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, పండిట్‌ల అప్‌గ్రేడ్, పీఎస్హెచ్ఎం ప్రమోషన్‌లు పీఆర్టీయూటీజీ ఉపాధ్యాయ సంఘం వల్లనే సాధ్యమైందని పీఆర్‌టీయూ టీజీ జిల్లా అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి ఎన్. మహేష్ అన్నారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మల్టీజోనల్ రెండు లో అక్టోబర్ 2023లో కోర్టు కేసులతో పెండింగ్లో నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదన్నోతలు పండితుల అప్‌గ్రేడ్, పీఎహెచ్ఎం ప్రమోషన్లు ఆగిపోయిన సందర్భంలో ఉపాధ్యాయుల ఆశా జ్యోతి పీఆర్టీయూ వ్యవస్థాపకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి , అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పార్వతి సత్యనారాయణ సంఘం సభ్యులతో రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించి ఎన్నో ఏళ్లగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించారన్నారు. దీంతో వారిని జిల్లా ఉపాధ్యాయ సంఘం తరపున అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ లోకం ఎంతో రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.

డిపోలో బస్సులను పెంచాలి : పీఓడబ్ల్యూ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట డిపోలో ఆర్టీసీ బస్సులను పెంచాలని కోరుతూ ప్రగతి శీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పీఓడబ్ల్యూ నారాయణపేట జిల్లా కార్యదర్శి సౌజన్య మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఆర్టీసీ బస్సుల్లో మహి ళలకు ఉచిత ప్రయాణం అమలుతో అధిక సంఖ్యలో మహిళలు ప్రయాణం చేయడంతో ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్సులు సరిపోవడం లేదని పేర్కొన్నారు. కెపాసిటీకి మించి ప్రయాణికులు బస్సులలో ప్రయాణించడం జరుగుతుంది. బస్సుల్లో ఎక్కువ ప్రయాణికులు ప్రయాణించడంతో ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సుల్లో ప్రయాణికులకు సీట్లు దొరకకపోవడంతో మహిళల మధ్య ఘర్షణలు చోటుచేసుకుంటున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి ప్రయాణికులకు సరిపడా ఆర్టీసీ బస్సులను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా నాయకులు సునీత, బీ.మంజుల, సరళ, చంద్రకళ, సావిత్రమ్మ సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి బీ నరసింహ, టౌన్ కార్యదర్శి కెంచనారాయణ, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.నరసింహ, మైనార్టీ కాలనీ అధ్యక్షులు సాధిక్, సలీం పాల్గొన్నారు.

నేటి నుంచి పాఠశాలల పునఃప్రారంభం



నవ తెలంగాణ - నర్వ

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు బుధవారం నుంచి పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు 48 రోజుల అనంతరం విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. ఆటాపాటలు, షికార్లతో గడిపిన విద్యార్థులు ఇక పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిందే. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిం చేందుకు ఉపాధ్యాయులు సెలవుల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్‌లు పెంచేం దుకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని బ్యానర్లు, కరపత్రాల ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠ శాలల ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంతో పాటు నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని ప్రచారం చేశారు.

మండలంలోని పాఠశాలలు..

మండల వ్యాప్తంగా కేజీబీవీ, జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు,ప్రాథమిక పాఠశాలలు కలిపిమండలం మొత్తం 27 పాఠశాలలు ఉన్నా యి. బాలురు 1641 బాలికలు 1919 మొత్తం 3560 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందేందుకు ప్రభుత్వం అనుమతించింది. గతేడాది జిల్లా వ్యాప్తంగా అడ్మిషన్లు పొం దారు. బడిబాట కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 2024 -25 విద్యా సంవత్సరానికి కొత్త అడ్మిషన్‌ల ద్వారా అంగన్వాడీ స్కూల్స్ నుంచి ప్రాథమిక పాఠశాలకు 107 మంది విద్యార్థులను చేర్పించారు. 5వ తరగతి నుంచి జిల్లా పరిషతత్ పాఠశాలలకు 185 మంది విద్యార్థులను చేర్పించినట్లు విద్యాధికారులు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన ద్వారా ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యనందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పాఠ్య పుస్తకాలు, యూనిఫాంల పంపిణీకి ఏర్పాట్లు..

జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 26 వేలకు పైగా పాఠ్యపుస్తకాలు అవసరం ఉండగా మండలానికి ఇప్పటి వరకు 80 21 వేల పాఠ్య పుస్తకాలు మాత్రమే అందాయి. వీటిని ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ అధికారుల ద్వారా పాఠశాలలకు చేరవేశారు. నోటు పుస్తకాలు, వర్క్‌బుక్‌లు చేరనట్లు సమాచారం. 3060 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాల్సి ఉం డగా ఇంత వరకు దాదాపు 2000 వేల మంది విద్యార్థులకు సరిపడ దుస్తులు మాత్రమే మండలానికి చేరాయి. ఇంకా వెయ్యికి పైగా దుస్తులు అందాల్సి ఉన్నది.

బోధన, బోధనేతర సిబ్బంది కొరత..

సెకండరీ గ్రేడ్ టీచర్లు,స్కూల్ అసిస్టెంట్లు కలిపి మండలం లో జిల్లాలో 33 వరకు ఖాళీలు ఉన్నాయి. హైస్కూళ్ళలో సబ్జెక్టు టీచర్లు లేక ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో డిప్యూటేషన్‌పై తరగతులు బోధిస్తున్నారు. అలాగే కొన్ని పాఠశాలలలో గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిదులు, విద్యార్థుల తల్లదండ్రులు, గ్రామ యువకుల భాగస్వామ్యంతో విద్యా వాలంటీర్లను నియమించుకొని విద్యను అందిస్తున్నారు. పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది కొరత ఇబ్బందులకు గురి చేస్తుంది. మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో స్వీపర్, అటెండర్, వాచ్‌మన్, స్కావెంజర్‌లు లేక పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ, భద్రత లోపాలు లేకపోలేదు. ఉపాధ్యాయులే తలా కొంత వేసుకుని తాత్కాలికంగా స్వీపర్‌లను, స్కావెంజర్లను ఏర్పాటు చేసుకుంటున్న పరిస్థితి.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయి. విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు అందిస్తున్నాం. ఉన్నత విద్యార్హతలు కలిగి సుదీర్ఘ బోధనా అనుభవం ఉండి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారు. అన్ని రకాల వసతులతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు కంటే మిన్నగా విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం.

- వెంకటయ్య , మండల విద్యాధికారి, నర్వ.

పాఠశాలల పునఃప్రారంభం..

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పాఠశాలలను బుధవారం పునఃప్రారంభం కానున్నాయి. పాఠశాలల గదులను శుభ్రం చేసే పనులు కొనసాగుతున్నాయి. బుధవారం నుంచి విద్యా ర్థులు బడికి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. మండలంలో 28 ప్రాథమిక పాఠశాలలు, 11 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు , 8 ఉన్నత పాఠశాలలు, ఒకటి కేజీబీవీ పాఠశాల ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభానికి సిద్ధం మయ్యాయి. మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో తరగతి గదులు, పాఠశాల ఆవరణను గ్రామపంచాయతీ కార్మికులు శుభ్రం చేశారు.

విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలి

- ఏఎస్ఐ శ్రీ దేవీ



నవ తెలంగాణ - నారాయణపేట

విద్యార్థులు సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలని ఏఎస్ఐ శ్రీ దేవీ పేర్కొన్నారు. మంగళవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం పోలీసులు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల జరిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, డయల్ 100, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఉన్నత ఉద్యోగాల అవకాశాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో ఎలా ప్రిపేర్ కావాలి అనే విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అధికంగా సెల్ ఫోన్ వినియోగం వల్ల సమయం, డబ్బు నష్టపోవడం జరుగుతుందన్నారు. ఆన్ లైన్ గేమ్స్, ఆన్ లైన్ బెట్టింగ్స్ తదితర వాటికి దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఎక్కువ సమయం గడిపి కాలని వృథా చేసుకోరాదని సూచించారు. సెల్ ఫోన్‌కు అడాప్ట్ కారాదని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై తోటి స్నేహితులకు అవగాహన కల్పించాలని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని అలాగే రష్ డ్రైవ్ చేయరాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని , ద్విచక్ర వాహ నాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని సూచించారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, మద్యం, గుట్కాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఆర్థికంగా నష్టపోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమీన, విద్యార్థులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన

మల్దకల్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా మండలాల వ్యవ సాయ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి 11:00 గంటల వరకు వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న టువంటి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్(దృశ్యశ్రవణ) విధానం ద్వారా అవగాహన కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికల నుంచి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం చేయాలని , అధికంగా రసాయనిక ఎరువుల వాడటం వల్ల నేలలు సమస్యాత్మకంగా మారి దిగుబడి క్రమంగా తగ్గును అని తెలిపారు. అదేవిధంగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం పై రైతుల అనుభవాలు తెలిపారు . విత్తన ఎంపికపై అవగాహన కల్పించే గేయం, అధిక సాంద్రత ప్రత్తి పంట సాగులో యాజమాన్య పద్ధతులపై డా.పీ . ప్రశాంత్ వివరించారు . శాస్త్ర వేత్తలతో ముఖాముఖి చర్చ, రైతుల సూచనలు ప్రతిస్పందన తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ రైతువేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారాడీఏఓ గోవింద్ నాయక్ ,ఏడీఏ సంగీత లక్ష్మి , ఏఓ రాజశేఖర్, గద్వాల్ డిజిసిన్ వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు వీక్షించారు .

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్



మక్తల్ : రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేపట్టాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మక్తల్ పట్టణ కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులతో పార్టీ బలోపేతం, ప్రజా ప్రభుత్వ వ్యతిరేక, ప్రజా సమస్యలపై పోరాటంపై పార్టీ నాయకులకు దిశా నిదేశం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లేని పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ, జీరో కరెంటు బిల్లులు, గృహలక్ష్మి పథకం కింద పేదలకు పక్కా ఇండ్లు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజా పోరాటం తప్పదన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం. వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో కలెక్టర్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్ర శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరేందర్, మక్తల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ పాలెం వెంకటయ్య, అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, మక్తల్ మండల అధ్యక్షులు పరుశురాం, మాగనూర్ మండల అధ్యక్షులు సగరం రమేష్, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణ, బీఎస్పీ నాయకులు గౌతమ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో జింక మృతి

- పశు వైద్య డాక్టర్ ప్రయత్నించిన విఫలం



నవతెలంగాణ - తిమ్మాజీపేట

తిమ్మాజిపేట మండల కేంద్రంలో కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలకు వెళ్తే...గ్రామ సమీపంలో ఉన్న కోట దగ్గరలో జింకను కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలతో నడవలేని స్థితిలో ఉండడాన్ని రైతుల గమనించి ముందుగా పశు వైద్యాధికారికి సమాచారం అందించి పోలీ సులకు ఫారెస్ట్ అధికారికి సమాచారం అందించారు. పశువైద్యాధికారి శివ రాజ్ అక్కడికి చేరుకొని గాయలతో ఉన్న జింకకు వైద్య చికిత్సలు అంది ంచారు. అనంతరం సెలైన్ ఎక్కించారు. అనంతరం మృతి చెందింది. అక్క డికి వచ్చినఫారెస్ట్ సెక్షన్ అధికారి మృతి చెందిన జింకను తీసుకువెళ్లి ఖననం చేశారు.



బస్సు, బైక్ ఢీ.. యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - బిజినేపల్లి

అదుపుతప్పి ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో బైక్‌పై వెళ్తున్న యువకుడు అంజనేయులు గౌడ్ (24)కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మంగళవారం మండలంలోని మంగనూర్ గ్రామంలోని కొత్త బస్టాండ్ సమీపంలో నాగర్‌కర్నూల్ వైపు నుంచి మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న బస్సును అదే గ్రామానికి చెందిన అం జనే యులుగౌడ్ మహబూబ్ నగర్ వైపు నుంచి గ్రామానికి. వస్తుండగా

బస్సు ఢీ కొట్టింది. గమనించిన గ్రామస్తులు వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు



ఊరుకొండ : ఊర్కొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో ప్రజల తాగు నీటి అవసరాల కోసం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నిధులతో మంగళ వారం ఉదయం బోర్ వేయించి ప్రజల దాహం తీర్చాడని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యూబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యాబ్ పాష మాట్లాడుతూ.. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి గ్రామ ప్రజలందరం ఋణ పడి ఉంటామని.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ఇచ్చిన వాగ్దానాన్ని మర్చిపోకుండా తన సొంత నిధులతో బోరు వేయించి ఇచ్చిన మాట నెరవేర్చినందుకు రేవల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
బుధవారం | జూన్ 12, 2024 | www.navatelangana.com

హైదరాబాద్‌కు ఈవీఎం, వీవీ ప్యాట్లు తరలింపు

• అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు.. మంగళవారం గద్వాల్ , అలంపూర్ సెగ్మెంట్లకు సంబంధించిన సి - కేటగిరి, ఫస్ట్ లెవెల్ చెకింగ్ కాని సీ.యూ.లు, బీ.యూ. లు, వీవీ ప్యాట్లను వివిధ రాజ కీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో భద్రంగా ఈ.సీ. ఐ.ఎల్ ,ఈ.ఎస్.ఎం.డీ హైదరాబాద్‌కు మంగళవారం తరలించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీ - సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్ , ఎన్నికల సిబ్బంది , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

14న ఉద్యోగమేళ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 14న (శుక్రవారం) ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్, గద్వాలలో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి ఎం. హృదయ రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు (డీఐఈఓ) ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) కోట గద్వాలలో ఇంటర్ విద్యార్థులకు HCL TechBeeలో సాఫ్ట్‌వేర్ రంగంలో డీపీఓ పోస్టుకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గద్వాల జిల్లాలో హెచ్‌సీఎల్ టెక్ వారు నిర్వహిస్తున్న టెక్‌బీ ప్రోగ్రాం కొరకు హెచ్ఈసీ, సీఈసీ, ఒకేషనల్, గ్రూపులతో 2024లో ఇంటర్మీడియట్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు అవకాశం అని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ , ప్రైవేట్ కళాశాలలో 2024లో పూర్తి చేసుకున్న విద్యార్థులు 75శాతం మార్కులు సాధించిన అర్హులైన అభ్యర్థులు పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు,ఇంటర్మీడియట్ పాస్ ఆన్‌లైన్ సర్టిఫికెట్ నకలు, ఆధార్ కార్డు నకలు, ఒక ఫోటో , ఆండ్రాయిడ్ మొబైల్‌తో డ్రైవ్ స్థలానికి ఒక సెట్ జిరాక్స్ కాపీతో హాజరుకావాలని కోరారు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు సీట్ల కేటాయింపు : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థులు ఉచితంగా చదివేందుకు నిబంధనల ప్రకారం లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు కలెక్టర్ బీ. ఎం. సంతోష్ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ సమావేశపు హాల్‌లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో కలెక్టర్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో నిర్దేశించిన ప్రయివేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరేందుకు 57 సీట్లు (నాన్ రెసిడెన్షియల్), ఐదో తరగతిలో చేరేందుకు 59 సీట్లు (రెసిడెన్షియల్) కేటాయించగా మొత్తం 833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకు న్నారన్నారు. వీరిలో 33శాతం రిజర్వేషన్లు బాలికలకు కేటాయించగా, మిగిలిన సీట్లను జనరల్ కోటాలో లక్కీడిప్ తీసినట్లు చెప్పారు. అదేవిధంగా ఆయా తరగతిలో రిజర్వేషన్లు ఉన్న బాలికలు, జనరల్ కోటాలో పది మంది చొప్పున అదనంగా వెయిటింగ్ లిస్టులో ఉంచేందుకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఆయా తరగతుల్లో చేరకుంటే ప్రాధాన్యత క్రమంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయించనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారిణి శ్వేతా ప్రియదర్శిని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 12న తమ ధ్రువపత్రాలను తీసుకొని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రమేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి ఇందిర, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టుకు వరద



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల/ ధరూర్

జూరాల ప్రాజెక్టుకు వరద ప్రారంభమైంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 7,211 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 139 క్యూసెక్కులుగా ఉంది. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం దాదాపు 5 టీఎంసీల మేర ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగు, తాగు నీటి అవసరాలకు వరప్రదాయంగా మారిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. గత కొన్ని రోజులుగా జూరాల ప్రాజెక్టు ఎగువన తెలంగాణ, కర్ణాటక పరిసర ప్రాంతాలలో వర్షాలు కురుస్తుండటంతో జూరాలకు వరద ప్రవాహం మొదలైంది. సోమవారం సాయంత్రానికి 3,806 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. ఈ సీజన్ లో వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానదికి స్వల్పంగా వరద మొదలైంది. ఈ సీజన్‌లో వరద ప్రవాహం క్రమంగా పెరగడంతో 3,806 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో సోమవారం ఉదయం పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 315.840 మీటర్లు, 4.936 టీఎంసీల నీరు నిల్వ ఉండగా ఎగువ ప్రాంతం నుంచి 3,806 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

నేటినుంచి పాఠశాలలు ప్రారంభం



గట్టు : నేటినుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. అయితే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గట్టు మండలంలో ఉపాధ్యాయుల కొరతం తీవ్రంగా ఉంది. 2024 25 సంవత్సరంలోనైనా ఉపాధ్యాయుల కొరత తీర నుందా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని మొ త్తం పాఠశాలలు 48 ఉన్నాయి. వాటిలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఆలూరు, గట్టు, తప్పెట్ల , మరుసు , ఆరేగిద్ద , మాచర్ల , చాగదోన ఇందువాసిలతో పాటు ఎంపీహెచ్ఎస్ పాఠశాలలో 2 అవి బొయిలగూడెం, గొర్లకం తోటి పాఠశాలలు ఉన్నాయి. అంతే కాకుండా ప్రాథమిక పాఠశాలలో మొత్తం 34 ఉన్నాయి.అందులో యూపీఎస్ పాఠశాలలు 5 ఉన్నాయి. మొత్తం అవసం మైన ఉపాధ్యాయులు 218 మంది. అందులో 171 ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. 47ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. అంతేకాకుండా ఇం దులో మొత్తం 2023-24 విద్యా సంవత్సరం గాను విద్యార్థుల సంఖ్య 87 మంది విద్యార్థులు ఉన్నారు. అంతేకాకుండా ఇందులో గత కొన్ని సంవత్సరాల నుంచి ఇన్చార్జి ఎంఈఓగానే వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఎంఈఓ ఏప్రిల్ నెలలో రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా మళ్లీ ఇన్‌చార్జీ ఎంఈఓగా నియమించారు. ఇంకా జిల్లా పరిషత్ పాఠశాలలో జీహెచ్‌ఎం లేక ఇన్‌చార్జీ హెచ్‌ఎంలతోనే పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఇలా ఉంటే విద్య గట్టు మండలం ముందుకు ఎలా సాగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024 -25 విద్య సంవత్సరంలోనైనా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి గట్టు మండలాన్ని విద్య పరంగా అభివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కిరాణ షాప్‌లో చోరీ..

నవ తెలంగాణ - ఇటిక్యాల

మండలంలోని 44 జాతీయ రహదారి ఇటిక్యాల స్టేజి సమీపంలో గత సోమవారం రాత్రి చరిత కిరణం షాపులో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. షట్టర్ ను ఓపెన్ చేసి షాపులోని దాదాపు రూ.40 వేలు విలువ గల సరుకులను అపహరించారని మంగళవారం షాపు యజమాని సుధాకర్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అపరిశుభ్రతకు నిలయంగా.. 'అల్లంపూర్ చౌరస్తా'



• అధికమవుతున్న దోమలు, ఈగలు
• ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు
• పట్టించుకోని అధికారులు
• ఉన్నతాధికారులు స్పందించాలి

నవతెలంగాణ - ఉండవల్లి

నిత్యం వివిధ ప్రాంతాల నుంచి అవసరాల నిమిత్తం విధుల నిర్వహణలో ఉద్యోగులు, ప్రయాణికులు అనువుగా ఉండే అల్లంపూర్ చౌరస్తా అపరిశుభ్రతకు దారితీసింది. చిన్నపాటి వర్షానికి మురికి నీరు వెళ్లేందుకు వీలులేకపోవడంతో నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు లేకపోలేదు. ప్లాస్టిక్ కప్పులు చెత్తాచెదారంతో మురికి కాలువలో దోమలు, ఈగలు వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

అందుబాటులో లేని పంచాయతీ కార్యదర్శి..

పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ చేయాల్సి ఉండగా ఆయన ఎప్పుడొస్తారో ఎప్పుడు వెళ్ళిపోతారు తెలియని పరిస్థితి. పరిసరాలను పట్టించుకోకపోవడంలో అపరిశుభ్రంగా దర్శనమిస్తుంది. పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించి సమస్య ను పరిష్కరించాలని కోరుతున్నారు.

బ్లీచింగ్‌పౌడర్‌ను చల్లడం లేదు..

గ్రామపంచాయతీ కార్యదర్శి పుల్లూరు పరిధిలో ఉన్న చౌరస్తా 44వ జాతీయ రహదారికి ఆనుకుని ఉండగా బ్లీచింగ్‌పౌడర్‌ను చల్లకపోవడంతో పురుగులు. ట్యాంకులు పరిశుభ్ర చేయడం లేదని మంచినీటికి నోచుకోని పరిస్థితి ఏర్పడిం దని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయ పాలన లేకుండా విధులు నిర్వహిస్తున్నారని పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదులు చేస్తున్న పట్టించు కోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పందులు సంచరిం చడంతో పరిసరాలు అపరి శుభ్రంగా మారిపోతున్నాయి.

రోడ్లపైనే దుకాణాలు..

44వ జాతీయ రహదారి మీదుగా పుట్టగొడుగు లాగా దుకాణాలు వెలుస్తున్న అధికారులు స్పందించడం లేదనిమర్శలు ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు , రెస్టారెంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. 44వ జాతీయ రహదారి ఆక్రమణకు గురవుతున్న పట్టించు కోవడం లేదని విమర్శలు లేకపోలేదు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారం సాగిస్తున్న అధికారుల్లో స్పందన కరువైందని పలువురు విమ ర్శిస్తున్నారు. వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలుపుకుం టుండటంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే అవకా శాలు లేకపోలేదు. రహదారి సిబ్బంది టోల్ ఫ్రీ దగ్గర రద్దీగా ఉన్న ఎన్ హెచ్ ఎ ఐ నేషనల్ భారత జాతీయ ఆతా రీక సంస్థ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో జాతీయ రహదారి ఆక్రమణకు గురవుతోందని పలువురు అంటున్నారు.

ఎక్కడ పడితే అక్కడ చెత్త..

అల్లంపూర్ చౌరస్తా సమీపంలోని నివాసాలు ఉన్న కుటుంబాలు చెత్త డబ్బాలు లేకపోవడంతో చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. దీంతో అపరశుభ్రతకు నిలయంగా మారింది. ప్రతి ఇంటికి గతంలో రెండు డబ్బాలు ఇచ్చిన శిథిలావస్థకు చేరి చెత్త వేసేందుకు సమస్య ఏర్పడిందని పలు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్య కూడలిలో డస్ట్ రింగులను ఏర్పాటు చేసి చెత్త సేకరణకు అనుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు..

మండలంలోని పుల్లూరు దాదాపు పది కిలోమీటర్ల పరిధిలో ఉంది విశాలమైనది. రహదారి శివారు ఏర్పడింది పరిసరాల చుట్టూ అపరిశుభ్రత దర్శనం ఇవ్వడంతో నిత్యం ఇబ్బందులతో పాటు అనారోగ్యాల పాలవుతున్న పరిస్థితి. ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఆడిందే ఆట పాడిందే.. పాట లాగా కొనసాగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పరిసరాలను పరిశీలించి దుకాణదారులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

నీరు నిల్వ ఉండకుండా చూడాలి..

దుకాణాల ముందు నిల్వ నీరు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. లోపించిన పారిశుద్ధ్యంపై అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదు. వర్షాకాలం సమీపిస్తున్నందున దుకాణాల ముందు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలి.

- బాలాజీ, స్థానికుడు

ఫిట్నెస్‌లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

• టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి హలీంపాషా



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఫిట్నెస్ లేని ప్రైవేట్ పాఠశాలల బస్సులను సీట్ చేయాలని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి హలీంపాషా, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. ఫిట్నెస్ లేని బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయవద్దని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఆర్టీఓ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయవద్దని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ప్రతి సంవత్సరం మే 15లోగా స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ చేయించాల్సి ఉండగా స్కూల్స్ యాజమాన్యం గడువు దాటినప్పటికి పూర్తిస్థా యిలో బస్సులకు సామర్థ్య ఫిట్నెస్ పరీక్షలు చేయి ంచని పరిస్థితి నేడు జిల్లాలో కనిపిస్తుందని అన్నారు. స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మిడిల్ రాడ్స్, విండోస్ దగ్గర సైడులకు జాలి లేకుం డానే పాత బస్ లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి, తల్లిదండ్రులను, అధికారులను మభ్యపె డుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఫిట్ నెస్ లేని బస్సుల్లో సీట్ల పరిమితి మించి రోజూ వందల మంది విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. చాలీచాలని జీతాలు ఇస్తూ లైసెన్సులు లేని డ్రైవర్లను నియమించి విద్యార్థులను ఎక్కించడానికి దింప డానికి క్లీనర్లను నియమించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులతో ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలు పో యాయని, ప్రైవేట్ స్కూల్ బస్సుల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కొన్ని బడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల నడుపుతూ విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుంచి కిలోమీటర్ల పేరుతో రూ.30వేల నుంచి రూ. 50వేల వరకు ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నా కూడా జిల్లా విద్యా శాఖ, రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్స్ బస్సులను సీజ్ చేసి స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యహక్కు చట్టాన్ని.. పటిష్టంగా అమలు చేయాలి

• బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ బండారి ఎస్.రాజ్



గట్టు : విద్య హక్కు చట్టం 2009ని పటిష్టంగా అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జి బండారీ రాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తప్పెట్ల మర్సు గ్రామంలో పర్యటన సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్స్‌ను మూసివేసే చర్యలకు గత పాలకులు శ్రీకారం చుట్టారని అన్నారు. మార్పు కోసం అధికారంలోకి వచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని ప్రయివేట్ పాఠశాలలో విద్యా హక్కు చట్టం 2009ని సక్రమంగా అమలు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రయివేట్ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 25శాతం కేటాయించాలని నిబంధన ఉన్నప్పటికీ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్య హక్కు చట్టం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రతి గ్రామంలో పర్యటించి విద్యహక్కు చట్టం కమిటీలు వేసి భవిష్యత్‌లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్ర మంలో దండు రాజు, ప్రేమ రాజు, ప్రసాద్, లాజర్, యువ రాజు, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహకం



మల్దకల్ : మండలకేంద్రానికి చెందిన పలువురు క్రీడాకారులకు ప్రోత్సాహకం అందిస్తున్నట్లు ఫుట్‌బాల్ క్రీడాకారులు పేర్కొన్నారు. మంగ ళవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఫుట్బాల్ ఆటలో ప్రావీణ్యం పొందడానికి బాలికలు, బాలురు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పాల్గొనడానికి కృషి చేస్తూ, ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటూ మమ్మల్ని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న గద్వాల్ పీ.డీ జితేందర్ మల్దకల్ ఫుట్బాల్ క్రీడాకారులకు తన వంతు సహాయంగా దాదాపు నాలుగు(4) ఐదు(5) సంవత్సరాల నుంచి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి వెళ్లే క్రీడాకారులకు రవాణా ఖర్చులకు సహాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రౌండ్‌లో జరిగే కార్యక్ర మాలలో చురుగ్గా పాల్గొంటూ కార్యక్రమానికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ ఫుట్బాల్ క్రీడ ను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆయన చేసిన సహాయం మల్దకల్ ఫుట్బాల్ క్రీడాకారులు ఎప్పటికీ మరిచి పోలేరన్నారు. దీంతో ఫుట్బాల్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ ఆదరణ, ఆప్యాయత ఫుట్బాల్ క్రీడాకారులపై ఉండాలని కోరారు. మల్దకల్ లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్ షాప్ బీ. రాజు , ఫుట్బాల్ గ్రౌండ్ మార్నింగ్ వాకర్స్ మనోహర్ , నరేంద్ర , డాక్టర్ భీష్మ చారి డాక్టర్ రాజు , డాక్టర్ బీ.టీ నాయుడు టీచర్ మున్నెప్ప , ఎల్ఐసీ మల్దకల్ , గోవర్ధన్ , రవీంద్ర గౌడ్ , బాచీ , పీఈటి తిమ్మప్ప , కొంకతి మదు , కంసలి కృష్ణ ప్రైవేట్ పిఈటి లక్ష్మణ్ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 13నుంచి సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు

• సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సింగరాజు మద్దిలేటి



నవతెలంగాణ - ఉండవల్లి

మండల కేంద్రంలో సీపీఐ(ఎం)పార్టీ కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సీ. మద్దిలేటి తెలిపారు. మంగళవారం ఉండవల్లి మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అల్లంపూర్ , ఉండవల్లి , మానపాడు మండలాల్లోని ముఖ్య కార్యకర్తలకు ఈ నెల 13న రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే అంశంపై పార్టీ రాష్ట్ర నాయకులు పార్టీ నిర్మాణం - పని పద్ధతులు అనే అంశంపై జిల్లా కార్యదర్శి వెంకటస్వామి బోధించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజు , ఆటో వెంకటేశ్వర్లు , సుంకన్న , నరసింహ , వెంకటేశ్వర్లు , రాముడు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన.. ఏఐసీసీ కార్యదర్శి, జెడ్పీ చైర్మన్



నవ తెలంగాణ - ఇటిక్యాల

మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్‌లో మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్, గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కలిశారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా లోని రెండు నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలోని రిజర్వాయర్లు , వంద పడకల ఆసుపత్రిలో సిబ్బంది , జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ,పబ్లిక్ హెల్త్ సెంటర్లు వంటి అనేక అభివృద్ధి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన జిల్లాను అభివృద్ధి చేసే దిశగా కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ప్రభుత్వ సహకారంతో మీ జిల్లాకునిధులను కేటాయించి, త్వరగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తామని జిల్లా అభివృద్ధికి తోడ్పాటును అందిస్తామని మంత్రి తెలిపినట్లు తెలిపారు.

పీసీసీ పదవీ సంపత్‌కుమార్‌కు ఇవ్వాలి

• కాంగ్రెస్ పార్టీ నాయకులు

గట్టు : పీసీసీ పదవీని డాక్టర్ సంపత్‌కుమార్‌కు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరేష్ ,తిమోతి, రాజు, శీను, వీరన్నలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎంతగానో శ్రమించిన వ్యక్తి అని అన్నారు. గెలుపు, ఓటములు అనేది సహజం అని,కాంగ్రెస్ పార్టీకి ఎంతగానో శ్రమించి వ్యక్తి సంపత్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో దళిత మాదిగ వర్గానికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. సముచిత స్థానం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై దళితులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. దళిత(మాదిగ)సామా జిక వర్గంలో ఏ ఒక్కరి కూడా ఏ పదవులు దక్కలే దని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆలోచించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ పదవిని దళిత (మాదిగ)సామాజిక వర్గానికి చెందిన సంపత్ కుమార్‌కు ఇవ్వాలని కోరారు.

